# యస్.కె.బి.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల

స్థాపితం : 1966 నాక్ బి++

మాచర్ల, పల్నాడు జిల్లా.


## భావవీణ ప్రత్యేక సంచిక

Vol : 19 Special Issue No. 7 Monthly July 2022 ISSN No. : 2456-4702 Rs. : 15/-


# తెలుగు సాహిత్యం - సామాజికత

## అంతర్జాల అంతర్జాతీయ సదస్సు

తేదీలు : 29, 30 జులై 2022



## నిర్వహణ:

## తెలుగు విభాగం మరియు ఐ.క్యూ.ఎ.సి.

# యస్.కె.బి.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల

స్థాపితం : 1966

మాచర్ల, పల్నాడు జిల్లా.

నాక్ బి++

# తెలుగు సాహిత్యం - సామాజికత

## అంతర్జాల అంతర్జాతీయ సదస్సు

తేదిలు : 29, 30 జులై 2022.

నిర్వహణ :

తెలుగుశాఖ మరియు ఐ.క్యూ.ఎ.సి.

# తెలుగు సాహిత్యం - సామాజికత

## అంతర్జాల అంతర్జాతీయ సదస్సు

**భావవీణ** ప్రత్యేక సంచిక

**ISSN No. : 2456-4702**

RNI No. APTEL/2003/12253
UGC CARE - Journal - Arts & Humanities

| | | |
|---|---|---|
| ప్రథమ ముద్రణ | : | జులై 2022 |
| ప్రతులు | : | 500 |
| కాపీలకు | : | యస్.కె.బి.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మాచర్ల. |
| గమనిక | : | ఈ సంచికలోని వ్యాసకర్తల అభిప్రాయములతో సంపాదక వర్గమునకు సంబంధం లేదు - సంపాదకవర్గం. |
| ఎడిటోరియల్ చిరునామా | : | హోలీ హౌస్ అపార్ట్‌మెంట్స్, పోస్టల్ కాలనీ, 4వ లైను, గుంటూరు - 522 002. |
| డి.టి.పి & ప్రింటింగ్ | : | తెనాలి ప్రకాష్, జి.యల్.ఎస్. గ్రాఫిక్స్, లేమల్లె, అమరావతి మండలం, గుంటూరు జిల్లా. సెల్ : 9494 660 509. |

# Contents (విషయ సూచిక)

| | | |
|---|---|---|
| 1. గంగు నవల - సామాజిక విశ్లేషణ | - బి. మారెప్ప | 18 |
| 2. రాసాని 'వేట' - యానాదుల వాస్తవిక జీవన చిత్రణ | - డా॥. చౌట బాలకృష్ణ | 21 |
| 3. 'మనువు' కథ - భిన్నవర్గాల స్త్రీలలోని సాంఘిక చైతన్య చిత్రణ | - గుత్తికొండ చంద్రకళ | 25 |
| 4. పాలనాటి వీర చరిత్ర - సామాజిక విశ్లేషణ | - డా॥. మన్నెమోని కృష్ణయ్య | 30 |
| 5. ఆధునిక అధిక్షేప శతకాలు - సామాజిక అంశాలు | - డా॥. రత్నశేఖర్ కట్టెపోగు | 33 |
| 6. త్రిపురనేని రచనలు - సామాజికత | - కె. వి. పద్మావతి దేవి | 38 |
| 7. మిట్టూరోడి కథలలోని సామాజికత | - డా॥. టి. జాన్‌కిరణ్‌బాబు | 42 |
| 8. గుజ్జిం జాషువా గబ్బిలం పావురంగా మారేదెప్పుడు ? | - డా॥. గుంటుపల్లి గౌరి | 47 |
| 9. దూరి వెంకటరావు కథలలో - సామాజికత | - బలరామమహంతి శశికళ & <br> - ఆచార్య కొలకలూరి మధుజ్యోతి | 50 |
| 10. అయుతుని కథ - సామాజికత | - డా॥. టి. వెంకటస్వామి | 53 |
| 11. "సమకాలీన సంక్షుభిత జనారణ్యం - అరణ్యపర్వం" | - డా॥. స్వర్ణలత గొట్టిముక్కల | 57 |
| 12. మాడభూషివారి "శత్రువుతో ప్రయాణం"-సామాజిక అంశాలు | - డా॥. కొమ్మనబోయిన సుజాత | 61 |
| 13. ఆరు సారా కథలు - సామాజికత | - డా॥. నల్లపనేని విజయలక్ష్మి | 64 |
| 14. డా॥. వి. చంద్రశేఖర రావు కథల్లో సామాజికత | - డా॥. కడియాల వెంకటరమణ | 68 |
| 15. ఇతిహాసము లందలి ఆదర్శ స్త్రీ పురుషులు-సామాజికాంశాలు | - డా॥. వేసిపోగుల వెంకటేశ్వర్లు | 71 |
| 16. బసవేశ్వరుని వచనం - నవ్యసమాజ రచనం | - డా॥. దండెబోయిన పార్వతీదేవి | 77 |
| 17. కాళికాంబ సప్తశతి - సామాజికత | - డా॥. మోకా ప్రతాప్ | 81 |
| 18. భక్తి శతకాలు - సమాజ సందేశం | - డా॥. పైడిపాటి ఉమానాథ శర్మ | 83 |
| 19. కాలువ మల్లయ్య 'మా కథలు' - సామాజిక స్పృహ | - డా॥. వి. వింధ్యవాసినీ దేవి | 87 |
| 20. చివరి గుడిసె నవల - సామాజిక దళిత జీవన చిత్రణ | - షేక్ షానాజ్ బేగం | 92 |
| 21. 'పొంతు' కథల సంపుటి - మానవ సంబంధాల చిత్రణ | - డా॥. పి. జయచంద్రుడు | 96 |
| 22. బోయి భీమన్న 'పాలేరు' నాటకం - సామాజికత' | - ఉషారాణి. పి | 100 |
| 23. ఆంధ్ర మహాభారతంలో సామాజిక సంక్షేమ అంశాలు | - వి.ఏ. సత్యనారాయణ | 104 |
| 24. తెలుగు నవల - గిరిజన స్త్రీ సామాజిక జీవనం | - డా॥. లింగాల మంగమ్మ | 109 |
| 25. అభ్యుదయ కవిత్యోద్యమం దోరణులు - సామాజికత | - ఆవుల బాలస్వామి | 114 |

BHAVAVEENA *Spl. Issue*
Vol. 19, Issue. 7, July 2022
ISSN No. : 2456-4702 - RNI No. APTEL/2003/12253
భావవీణ
UGC CARE List Group - 1 Journal under Arts and Humanities Category

# చివరి గుడిసె నవల - సామాజిక దళిత జీవన చిత్రణ

- షేక్ షానాజ్ బేగం, తెలుగు లెక్చరర్, టి.ఆర్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కందుకూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

చివరి గుడిసె నవలను డా. కేశవ రెడ్డి గారు రచించారు. కేశవరెడ్డి 1946 మార్చి 10వ తేదీన ఆంధ్ర ప్రదేశ్‌లోని చిత్తూరు జిల్లాలోని తలుపుల పల్లి అనే గ్రామంలో ఒక రైతు కుటుంబంలో జన్మించారు. వృత్తి రీత్యా రైతులైనా సాహిత్యం పై మక్కువతో దళిత గిరి జనుల జీవితాలను ఇతివృత్తాలుగా తీసుకొని, బానిసలు భగవానులు, ఇన్ క్రెడిబుల్ గాడేస్ (క్షుద్ర దేవత), స్మశానం దున్నేరు, రాముడుండాడు రాజ్యముండాది, అతడు అడవిని జయించాడు. మూగవాని పిల్లనగ్రోవి, సిటీ బ్యూటీఫుల్, మునెమ్మ, చివరి గుడిసె అనే తొమ్మిది నవలలను రచించారు.

కేశవరెడ్డి గారి నవలలన్నీ రాయలసీమ గ్రామీణ ప్రాంతాల మాల, మాదిగ, యానాది, ఎరుకల జీవనాన్ని వివరిస్తాయి. ఆంధ్ర ప్రదేశ్‌లో ఆదివాసీ తెగలవారు నల్లమల అడవుల నుండి నెల్లూరు తీరం వరకు విస్తరించి ఉన్నారు. వారిలో యానాదులు రెండవ స్థానంలో నివసిస్తున్నారు.

ఒంటిల్లు అనే గ్రామంలో నివసించే యానాదుల జీవిత ఇతివృత్తాన్ని తీసుకుని కేశవ రెడ్డి గారు రచించిన నవల చివరి గుడిసె. ఈ నవలలో సామాజిక పరిణామంలో యానాదులకు దొరలకు మధ్య జరిగిన సంఘర్షణను అడవులలో నివసించే దళిత గిరిజనుల సామాజిక జీవన విధానం రచయిత సునిశితంగా చక్కని రచనా శిల్పంతో ఆద్యంతం ఆలోచింపజేసే విధంగా రచించడం జరిగింది. చివరి గుడిసె నవల మన్నుగాడి జీవితంలో ఒక రోజు ఉదయం లేచింది మొదలు మర్నాటి ఉదయం వరకు జరిగిన సంఘటనల క్రమంలో రూపొందించబడింది.

## చివరి గుడిసె - సంక్షిప్త ఇతివృత్తం :

మన్నుగాడు చిన్నోడితో కలిసి ఉడుతల వేటకు వెళ్ళడం, అక్కడ కలిసిన బైరాగితో తన కొడుకు అసమర్థతను గురించి మాట్లాడడం, అతని సలహా మేరకు మణియం ఇంటికి వెళ్ళి చిన్నోడిని రోడ్డు నిర్మాణం పనులలో పెట్టడానికి పేరు రాయించి రావడం, బైరాగితో కలిసి గుడిసెకు రావడం, మణియం పురమాయింపుతో యానాదిమిట్ట పొలాలలో ఎలుకల్ని పట్టి అర్ధరాత్రి ఇంటికి వచ్చి వండుకొని పాడుకుంటూ పండగ చేసుకొని నిద్ర పోవడం, తెల్లవారక ముందే మణియం వచ్చి యానాది మిట్టలో మూడెకరాల వరి చేను కోసుకుపోయిన దొంగ తనం మోపి చావగొట్టి వెళ్ళడం, తీవ్రంగా గాయపడ్డ మన్నుగాడికి చలువపక్క కోసం కానుగాకు తెంపుకు రావడానికి బైరాగి చిన్నోడిని రాజీ అనే కుక్కను తనతో పాటు తీసుకు పోవడం, కొమ్మలు కొట్టడానికి చెట్టు పైకెక్కిన బైరాగి దూరం నుండి వస్తున్న మణియాన్ని చూసి చిన్నోడిని పొదలలో కూర్చోబెట్టి కుక్కను మణియం మీదకు ఉసిగొల్పి మణియం ను చంపించడం. ఆ చావును చూసి చిన్నోడు చెట్టుకు ఉరి వేసుకుని మరణించడం, వాళ్ళతో కలిసి ఆ ఊరిలోనే ఉండిపోదా మనుకున్న బైరాగి ఊరు విడచి వెళ్ళిపోవడం ఈ నవలా ఇతివృత్తం.

## చివరి గుడిసె నవలలో దళిత సామాజిక జీవితం:

ఈ నవల కాలం దాదాపుగా రెండవ ప్రపంచ యుద్ధ కాలపు వాతావరణం కన్పిస్తున్నది. ఆనాటి సమాజంలో ఒంటిల్లు అనే గ్రామంలో యానాదుల సామాజిక సంఘర్షణ ఈ నవలలో చక్కగా చిత్రీకరింపబడింది. కథా ప్రారంభంలో మన్నుగాడు చిన్నోడిని లేపి ఉడతల వేటకు

రాజీ అనే పేరు కల కుక్కతో సహా బయలు దేరుతాడు. ఉడతలున్న చెట్టు చూపించి మన్నుగాడు చిన్నోడిని చెట్టు ఎక్కమంటే చెట్ల కొమ్మలు విరిగిపోతాయి నేనెక్కను అని మొండికేస్తాడు. చిన్నోడు చెట్టెక్కమన్న పుట్టెక్కమన్నా భయపడే స్వభావం అతనిది, ఇంకా చిన్నోడు గొంత్ర కప్పలకు జెముడు కాకులకు భయపడుతుంటాడు. అందుకే మన్ను పదే పదే కప్పలకు, కాకులకు భయ పడేతోడివి యానాది పుటక ఎలా పుడితివిరా అని తిడతాడు. మన్ను అలా తిట్టడాన్ని బట్టి యానాదులకు ధైర్య సాహసాలు ఎక్కువ అని ఈ నవల ఆధారంగా తెలుస్తుంది.

ఉడతలు పట్టి గుడిసెకు వస్తున్నప్పుడు మన్నుకు చిన్నోడికి బైరాగి పరిచయమౌతాడు. బైరాగితో మన్ను చిన్నోడు ఎంతో ఆప్యాయంగా మాట్లాడతాడు. బైరాగిని తమ గుడిసెలోనే ఉండమని కోరతారు. ఉన్నదాంట్లోనే ఇతరులకు పెట్టడం అనేది వీరి అతిథి మర్యాదకు నిదర్శనం. బైరాగి వీరిద్దరూ చేసే మర్యాదకు పొంగి పోతాడు. బైరాగి సలహాతో చిన్నోడిని రోడ్డు పనిలో దింప డానికి మన్ను చిన్నోడిని ఇంజనీరు దగ్గరకు తెసుకు వెళతాడు. అక్కడే ఉన్న మణియం యానాదులు దొంగలని, వీరిని పనిలో పెట్టుకుంటే దోచుకుంటారు వివక్ష చూపి, మొదటిసారిగా అవమానిస్తాడు. బైరాగి మీరెవరు అని అడిగినప్పుడు కూడా మన్ను తాము యానాదులం అని తమను తాను తక్కువ చేసుకొని మాట్లాడడంతో సమాజంలో వారికి మర్యాద లేదని, వీరు దళితులు కనుక వీరికి గౌరవం లేదని ఈ నవల ద్వారా తెలుస్తుంది. చిన్నోడు శారీరకంగా బలవంతుడైనప్పటికి, మానసికంగా బలహీనుడు సున్నితమైన మనస్సు కల్గినవాడు. బైరాగి పాత్ర ద్వారా యానాదుల కులవృత్తు లను ప్రస్తావించబడ్డాయి. ఎలుకలను, ఉడుతలను పాములను, కుందేళ్లను పట్టి చంపి తినడం, అవి దొరక కపోతే పస్తులు ఉండడం చేస్తారు. వీరికి పెద్ద ఆశలు లేవు ఆశయాలు లేవు. ఆహారం కోసం అన్వేషణ చేస్తూ నిరంతరం ఆకలి యుద్ధాలు చేస్తుంటారు వీళ్ళు.

బైరాగి చిన్నోడిని రోడ్డు పనిచేస్తే రోజుకి ఎనిమిది అణాల సొమ్ము వస్తుందని చెప్తాడు. వీరికి డబ్బంటే తెలియదు అవి సంపాదించినా ఏమి చేయాలో అసలే తెలియదు, వచ్చిన డబ్బుతో ఏమి చేయాలో తెలియని అమాయక ఆదివాసులు వీరు. ఈ నవలలోని ఆదివాసీ యానాది తెగకు చెందిన వీరు దుర్భర దారిద్ర్యాన్ని అనుభవిస్తుంటారు, వీరికి చదువు సంధ్యలు లేవు, చుట్టాలు లేరు. ఆ ప్రాంతంలో ఉన్నది ఒకేఒక గుడిసె. ఆ గుడిసెలో మన్ను చిన్నోడు రాజీ అనే కుక్క, ఇప్పుడు బైరాగి, మొత్తం నలుగురు. రాజీ అనే పేరు మన్ను భార్య పేరు. ఆమె కాలం చేసిన తరువాత మన్ను ఆ పేరును తనకు వేటలో సహాయపడే కుక్కకు పెట్టుకొని, దాన్ని తమ ఇంట్లో ఒక సభ్యురాలిగా చూడడంతో వీరు భూతదయ కలవారని తెలుస్తుంది.

బైరాగి చిన్నోడు రోడ్డుపని చేసి సంపాదించిన దానితో భూమిని కొనమని వ్యవసాయం చేసి పంటలు పండించి చిన్నోడికి పెళ్లి చేయమని, వచ్చిన అమ్మాయి చిన్నోడిని దార్లో పెడుతుందని చెప్తే మన్ను చిన్నోడికి వివాహమైనట్లు, అతని భార్య చిన్నోడిని చక్కదిద్దినట్లు కలలు కని ఆనంది స్తాడు. ఆ కలలు కల్లలవుతాయని తెలియని అమాయక ఆదివాసులు. ఈ ప్రస్తావనను బట్టి వీరి జీవితాలలో వివాహ వ్యవస్థ ఉందని ఇంటి ఇల్లాలు ఇంటిని, భర్తను చక్కదిద్దే సంప్రదాయం ఉందని ఈ నవల ద్వారా తెలుస్తుంది. మన్ను తమ గురించి బైరాగికి చెప్తూ ముందు యానాదులు అడవులలో చెట్టుకొకరు పుట్టకొకరు బ్రతికే వారమని, ఆ సమయంలో ఆ ప్రాంతానికి జార్జి అనే కలెక్టర్ దొర వచ్చి వీరికి స్థిర నివాసాలు ఏర్పరస్తే, ఊరిలో ఉండి తమ బ్రతుకులు బాగు చేసుకుంటారనే సహృదయంతో ఇరవై మందికి 20 గుడిసెలు కట్టించి ఒకొక్కరికి రెండు ఎకరాల భూమిని ఇచ్చి వ్యవసాయం చేసుకోమంటాడు. ఆటవిక తెగ వారైనా యానాదులంతా కలిసిమెలిసి వ్యవసాయం చేసుకుంటూ ఆనందంగా బ్రతికేవారని, అందుకే ఆ ప్రాంతానికి యానాదిమిట్ట అనే

పేరు వచ్చిందని, తామంతా (యానాది తెగ) వ్యవసాయం చేసుకుంటూ ఆనందంగా గడిపేవారమని చెప్పడం ద్వారా వీరికి సమాజంలో గౌరవంగా జీవించే అవకాశాన్నిస్తే ఆనందంగా కాయకష్టం చేసుకుంటూ జీవించే వారని అర్థమౌతున్నది.

కానీ అలా జరగలేదు కారణం ఆ ఊరి దొర మణియం కన్ను యానాదిమిట్టపై పడింది. అంతే ఇక ఊర్లో ఏ దొంగతనం జరిగినా, డబ్బు పోయినా, ఆ నేరం యానాదులే చేశారని వారు దొంగలని ముద్ర వేసి ఒక్కొక్క గుడిసె వారిని పిలిపించి రాతి స్తంభానికి కట్టి వేసి చింత బరిసెలతో కంజర కంజర చేసేవాళ్ళు (చిత్తుచిత్తుగా చావగొట్టేవారు). ఈ బాధలను భరించలేక సగం మంది యానాది తెగవారు తమ గుడిసెలను విడిచి కొందరు కల్లూరు అడవులకు కొందరు పనప్పాకం అడవులకు పారిపోయారు. అడవులలో క్రూర మృగాలకంటే భయంకరమైన మణియం అనే మానవ మృగం పెట్టే బాధలకు తట్టుకోలేని నిష్కల్మషులు ఈ యానాదులు. మణియం మరి కొంత మంది మీద దొంగతనాల అభియోగాలు మోపి పోలీస్‌స్టేషన్‌లలో కేసులు బనాయించి యానాదులను జైళ్ళలో పెట్టించాడు. ఒకవేళ వారు తమ గుడిసెలలో ఉందామనుకున్నా, గుడిసె విడిచి పెట్టేదాకా మణియం హింస పెట్టించేవాడు. ఆ చిత్రహింసలను భరించలేక తాము దొంగలము కాదని నిరూపించుకోలేక గుడిసెలు విడిచి పారిపోయారు. యానాదులు దొంగలని, ముద్ర వేయించడమే కాకుండా లేని ఆధారాలను సృష్టించి దొంగలని నిరూపించి కలెక్టరు దొరను నమ్మించి ఒక్కొక్కరి రెండెకరాల పొలాలను లాక్కుంటూ వచ్చాడు మణియం. ఇక చివరగా మిగిలింది మన్నుగాడి పొలం. ఒకనాడు మన్ను అడవికి వెళ్ళి ఇంటికి వచ్చేసరికి దొరనుంచి పిలుపు వచ్చింది. మేకలు ఎక్కడ ? అంటూ చితకబాదించాడు. దొంగతనం నేరం మోపి, కేసులు పెట్టి మన్నుకు మూడేళ్ళ జైలుశిక్ష వేయించాడు. తిరిగి వచ్చేలోగా మన్ను పొలం కూడా మణియం ఆక్రమించుకున్నాడు. దానితో యానాదిమిట్టలోని ఇరవై ఎకరాల పొలం మణియం సొంతమైనది. శారీరకంగా వీరు బలవంతులైనప్పటికిని, ఆర్థికంగా బలహీనులవడం వల్ల, నిరక్షరాస్యులవడం వల్ల దొరల కుహనా రాజకీయాలకు ఎదురొడ్డి పోరాడలేక మణియం చేసిన అక్రమాలను మౌనంగా భరించిన నిస్వార్థ అమాయకులు ఈ గ్రామంలోని అమాయక దళిత యానాదులు.

ఇప్పుడు యానాదిమిట్ట మణియం దొర అనే దోపిడి దారుడిది. ఒకనాడు యానాదిమిట్టలో పంటను ఎలుకలు పక్షులు విపరీతంగా నష్టం కలిగిస్తుండడంతో మణియం కావలివాని సలహా మేరకు ఎలుకలను పట్టమని మన్నుకి పని పురమాయిస్తాడు. పనికి డబ్బు అడిగితే దొరికే ఎలుకలు మీరే మెక్కుతారు కదా ఇంకా కూలి ఎందుకు అంటాడు మన్ను ఎంతో ప్రాధేయపడి ఎలుకలను పట్టడంలోని సాధకబాధకాలను వివరిస్తే, మన్ను అడిగింది మణియం ఇస్తానంటాడు. వారి కులవృత్తులలో వాడే తట్టలు, కొరముట్లు, వరి పొట్టు, గంపలు ఇవన్నీ తీసుకొని పోయి అర్ధరాత్రి వరకు శ్రమించి చాలా ఎలుకలను, యంటవలు, కలుగుల్లోని వరికంకులను, బుట్ట నిండా తెచ్చు కుంటారు. ఇక ఆహారం పుష్టిగా దొరికిందని ఆనందంతో ఉబ్బితబ్బిబ్బులవుతారు. ఆ అర్ధరాత్రే తమ జీవితంలో చివరి రాత్రి అని తెలియక, ఆనందంతో పాటలు పాడతారు, దరువులు కొట్టి చిందులు వేసి కడుపారా తిని పండగ చేసుకుని నిద్రపోతారు. ఇంతలోనే యానాదిమిట్టలో దొంగతనం జరిగింది. నేరం మన్ను చేశాడని మణియం చచ్చేటట్లు కొడతాడు. బైరాగి వైద్యం చేయిస్తానంటే మన్ను నిరాకరించి తాను బ్రతకనని అడవిలో పుట్టిపెరిగిన తనకు ఎక్కడ ఏ దెబ్బలు తగిలితే బ్రతుకుతారో బ్రతకరో తెలుసునని ఇక మణియం కొట్టిన దెబ్బలకు తానింక బ్రతకనని చలువ పక్క కోసం కానుగాకు తెమ్మని చెప్తాడు. ఇక్కడ మన్ను మాటలను బట్టి యానాదులకు వైద్యం తెలుసునని, ఈ నవల ద్వారా తెలుస్తుంది. మన్ను తన కొడుకును బైరాగికి అప్పగించి బాగా చూసుకోమని చెప్తాడు. బైరాగి కానుగచెట్టు ఎక్కి

కొమ్మలు కోసే సమయంలో మణియం మళ్ళీ మన్ను ఇంటివైపుకు రాబోగా కుక్కను ఉసిగొల్పి చంపిస్తాడు. అది చూసిన చిన్నోడు ఉరి వేసుకొని చనిపోతాడు. వీరికి అంతిమ సంస్కారాలు చేసి బైరాగి ఊరు విడిచి వెళ్ళడంతో నవల ముగుస్తుంది. మన్నుగాడి గుడిసె కూడా ఖాళీ అవుతుంది.

**ముగింపు :**

సంచార గిరిజనులైన యానాదులు సామాజిక పరిణామంలో ఆహార సేకరణ దశకు చెందిన జాతి. ఆస్తి, స్థిర నివాసం, హక్కులు మొదలైన భావజాలం ఊహకయినా తెలియని అమాయక జాతి. అలాంటి అమాయకులను దొంగలనడం పరిణిత సమాజంలో సహజం, చాలా సులభం. అందుకే పుట్టునేరస్థ జాతిగా యానాదులు పరిగణింపబడ్డారు. ఇలాంటి జాతుల మీద అగ్ర వర్ణాల ఆధిపత్యం అమానుష స్థాయిలో ఉండని నిరూపిస్తుంది ఈ నవల. ఇందులో భూస్వామి మణియం మన్నుగాడి శ్రమని, చేనుని, అస్తిత్వాన్ని, ఆత్మ విశ్వాసాన్ని అన్నింటిని కొల్లగొడతాడు. అన్ని విధాలుగా అణచివేతకు దోపిడీకి గురై గౌరవం లేని జీవితాలను మన్నుగాడు జీవించిన విధానం ఈ నవలలో ద్వారా కళ్ళకు కట్టినట్లుగా చిత్రించాడు రచయిత. మృగం లాంటి మణియానికి తలొగ్గి అడుగడుగునా అవమానాలను ఎదుర్కుంటూ జీవించిన తీరును అద్భుతంగా వివరించారు. మన్ను నిస్సహాయస్థితిని చివరి గుడిసె ఎలా నిర్జనమైపోయిందో చక్కటి శిల్పంతో ఆద్యంతం ఉత్కంఠభరితంగా ముందుకు నడిపించారు రచయిత.

**ఆధార గ్రంథాలు :**

చివరి గుడిసె నవల - డా. కేశవరెడ్డి.

❁ ❁ ❁